కాళిదాసు

# మేఘసందేశం



## మహాకవి కాళిదాసు

# మేఘసందేశం

# మేఘసందేశం

వచన రచన :

**రెంటాల గోపాలకృష్ణ**

**జయంతి పబ్లికేషన్స్**
**కారల్‌మార్క్స్ రోడ్, విజయవాడ - 520 002.**

# MEGHA SANDESAM

By :

**RENTALA GOPALA KRISHNA**


**JAYANTHI PUBLICATIONS**

KARL MARX ROAD

VIJAYAWADA - 520 002.

Ph : **0866 - 2577828**

Mobile : **8978261496**



ó **PUBLISHER**



Edition :

**December - 2011**

PRICE : ₹ **30-00**

DTP :

**SRI SRINIVASA GRAPHICS**

VIJAYAWADA - 521 108.

Ph : 9440397989

Printers :

# అవతారిక

**క**వి అనగానే కాళిదాసు జ్ఞాపకం వస్తాడు ఎవరికైనా- అవును, కవి అంటే అతనే - కవిత్వం అంటే అతనిదే - కవిత్వం అంటే రుచి మరిగేటట్లు చేసినవాడూ అతనే.

అందుచేతనే కవి కులగురువు కాళిదాసు. అతని కవితా శోభను గురించి ఎవరు వర్ణించి చెప్పగలరు ? - ఆ పని చేయడం కొంతలో కొంత కోలాచల మల్లినాథసూరికి చెల్లింది. కాని, రమణీయార్థ ప్రతిపాదకములైన అతని కావ్యాలు వ్యాఖ్యా నించడం, వివరించడం ఎవరి చేతనవుతుంది ?

సాహిత్యంలో అంతో - ఇంతో అభినివేశం కల్పించు కోవాలనుకునే ప్రతివాడూ కాళిదాసు కావ్యాలు అధ్యయనం

చేయవలసినదే. లేకపోతే అతని సాహిత్య జ్ఞానం మిడిమిడి జ్ఞానం క్రిందనే లెక్క! కాళిదాసు సాక్షాత్తూ సరస్వతి – సందేహం లేదు.

'ఉపమా కాళిదాసస్య......' – ఉపమానాలు చూచి, చూచి – తూచి తూచి ప్రయోగించడంలో అతనికి అతనే సాటి. కాళిదాసును అనుకరించిన కవులు లెక్కలేనంతమంది!

కాళిదాసు కాలాన్ని గురించి పండితుల మధ్య భిన్నాభిప్రాయాలున్నవి. క్రీస్తుపూర్వం 56 ప్రాంతం వాడని పలువురు పరిశోధకుల నిర్ణయం. కాదు, ఇంకా తరువాత వాడనీ, క్రీ. శ. 544లోని వాడనీ కొందరంటారు.

ఉజ్జయినీ నగరాధీశుడైన విక్రమార్కుని సభలోని నవరత్నాలలో కాళిదాసు ఒకడని కొందరి ఊహ. అయితే, ఈ కాళిదాసు మరొకడని కొందరి అభిమతం. కవి కులగురువు ధారా నగరాధిపతి అయిన భోజుని ఆస్థానంలోని వాడా, లేక విక్రమార్కుని సభను అలంకరించిన వాడా ? ఇది ఇప్పటికీ తేలని విషయం. మేఘసందేశంలో ఉజ్జయినీ నగర వర్ణనం విశేషంగా ఉన్నది. అతను విక్రమార్కుని కాలం నాటి వాడని చెప్పడానికి

ఇదొక కారణం. ఏమైతేనేం ?- ఇది నేటికీ వివాదాస్పదమైన విషయమే. ఆ మాటకొస్తే, పూర్వీకులయిన గొప్ప రాజులు, కవులు - పలువురి విషయంలో ఈ వివాదాలున్నవి. ఇంత ఎందుకూ ? కాళిదాసు ఎప్పటి వాడైతేనేం ? - కవిత్వం అనేది లోకంలో ఉన్నంత వరకూ అతని కావ్యాలు నిలిచి ఉంటాయి. భూమీ, సూర్యుడూ, చంద్రుడూ ఉన్నంత వరకూ అతని పేరు నిలిచి ఉంటుంది.

కాళిదాసు కుమారసంభవం, రఘువంశం, మేఘ సందేశం... అను మహా కావ్యాలూ, మాళవికాగ్నిమిత్రం, విక్రమోర్వశీయం, అభిజ్ఞాన శాకుంతలం - అను నాటకాలూ, ఋతుసంహారం అను చిన్న కావ్యమూ రచించాడు. శ్రుత బోధమను చంధోగ్రంథం, జ్యోతిర్విద్యాభరణం, ఉత్తర కాలామృతం- అను జ్యోతిశ్శాస్త్ర గ్రంథాలు కూడా ఇతడు రచించాడని చెపుతారు.

కాళిదాసు నాటకాలన్నీ శృంగారాంగికములు. మేఘ సందేశం శృంగార కావ్యం. ఇది ఒక అపూర్వమూ, అద్భుతమూ, అమూల్యమూ అయిన కావ్యరత్నం. దీనిని ఎందరో ఎన్నో విధాలుగా తెనిగించారు.

కాళిదాసు రచనల పట్ల - ముఖ్యంగా మేఘసందేశం పట్ల, నాకు గల అభిమానం చేత, దీనిని గీతాలలో రచించాలని బహు కాలంగా ఆరాటపడుతూ వచ్చాను. కాని, అది ఆరాటంగానే ఉండిపోయింది. నా ఆకాంక్ష ఫలించలేదు. అయితే, జయంతి పబ్లికేషన్స్ అధినేత, మిత్రుడు అయిన శ్రీ పెరుమాళ్ళు దీనిని వచన కావ్యంగా రచించే అవకాశం నాకు కల్పించాడు. అతనికి నా కృతజ్ఞతలు. ఈ మూలంగా ఇప్పటికైనా మహాకవి కాళిదాసు రచనను తెనిగించే భాగ్యం నాకు కలిగి నందుకు అమితంగా ఆనందిస్తున్నాను. ఇందులో అందచందాలు ఏవైనా ఉంటే అవన్నీ కాళిదాసు మహాకవివి - వికృతాలు ఏవైనా ఉంటే అవన్నీ నావి!

- రెంటాల గోపాలకృష్ణ.

# మేఘసందేశం

## ఉత్తర మేఘం

### మొదటి సర్గ

**కు**బేరుడు ఉత్తర దిక్పాలకుడు. యక్షగణాలకు రాజు, అలకాపురి అతని రాజధాని.

కుబేరుని కొలువులో ఒక యక్షు డున్నాడు. అయితే, అతను ప్రభుసేవలో ప్రమత్తుడై సంచరించాడు. అందుకు కుబేరుడు కోపించాడు. ఈ అపరాధానికి గాను ప్రియురాలిని వదలి పెట్టి, ఏడాది పాటు చిత్రకూటంలో ఏకాకిగా ఉండవలసినదని అతన్ని శపించాడు.

యక్షులకు ఎన్నో శక్తులంటాయి. కానీ, కుబేరుని శాపం వల్ల యక్షుని శక్తి సామర్థ్యాలన్నీ అంతరించి పోయినవి. అతనికి దైన్యస్థితి పట్టింది – చిత్రకూట పర్వత ప్రాంతమందలి ఆశ్రమాలలో నివసిస్తూ వచ్చాడు.

అత్యంత పవిత్రమైన ప్రదేశం అది. సీతాదేవి సంచారము చేసిన పుణ్యభూమి అది. జానకి స్నానం చేయడం వల్ల అక్కడ నీళ్ళన్నీ పుణ్యోదకాలు. అక్కడ సురపొన్న చెట్లు దట్టంగా అల్లుకుని ఉంటాయి. అక్కడ ఆశ్రమాలన్నీ నివాసయోగ్యాలు. యక్షుడు అక్కడ ఉంటున్నాడు. కాని, ఏం లాభం ?- హీనంగా, దీనంగా కాలం గడుపుతున్నాడు. ప్రియురాలి ఎడబాటు భరించలేకుండా ఉన్నాడు. అవును మరి – అంత కంటే మరణం మేలు.

అట్లా ఎనిమిది మాసాలు గడిచాయి. కానీ, అంతులేని విరహ వేదనలో వేగిపోయాడు. అక్కడ అలకాపురంలో ప్రియురాలు. ఇక్కడ చిత్రకూటంలో తాను. ఒకటే అయిన దిగులు. తీరని ఆరని చింత. చిక్కి శల్యమయినాడు. అతని ముంజేతికి బిర్రుగా ఉండే బంగారు కడియం ఇప్పుడు వదులై, ఎక్కడో జారి పడిపోయింది !

ఆషాడమాసం వచ్చింది, నెల మొదటి రోజున ఆకాశం మీద తొలకరి మబ్బు కనిపించింది. ఆ మేఘం సరిగ్గా అతను ఉన్న కొండచరియ మీదికి వచ్చి వాలింది. యక్షుడు చూచాడు. ఏనుగు పోరాడుతూ దంతాలతో అడ్డంగా కొట్టుతూ ఉంటే ఎట్లా ఉంటుందో అట్లా కనిపించిందది. దాన్ని చూడగానే మరీ విలవిలలాడి పోయాడు. ఎన్నెన్నో జ్ఞాపకాలు ఒక్కసారిగా

వచ్చి మనసులో ముసురుకున్నాయి. సానువును కౌగలించు కున్నట్లున్న మేఘుణ్ణి చూడగానే, తన ప్రేయసి వక్షోరుహా లింగనం అతనికి స్ఫురణకు వచ్చింది !

అసలే మేఘం విరహోద్దీపకం – ప్రక్కన ప్రియురాలు ఉన్నవారికి కూడా మేఘదర్శనం మదన వికారం పుట్టిస్తుంది. అట్లాంటిది, ఎక్కడో ఉన్న ప్రేయసి కోసం బెంగ పెట్టుకొని క్రుంగిపోతున్న యక్షుడికి ఈ మేఘం కంట పడగానే విరహతాపం అతిశయించింది. అందులోనూ ఇది తొలకరి మబ్బు. అతని అవస్థ చెప్పతరం కాదు. ఆమె అంటే అతనికి పంచప్రాణాలు. అతను అంటే ఆమెకూ అంతే – కాంతను కూడ వలెనని అభిలాష పుట్టింది. కానీ అది అసాధ్యమని తెలుసు. అందుకే తట్టుకోలేకపోయాడు. దుఃఖం పొర్లి వచ్చింది. అయినా అతను ధైర్యశాలి. కన్నీళ్ళు లోలోపలే అణచుకున్నాడు. ఎంతో కష్టంమీద, ఆ మేఘం ఎదుట నిలుచుని చింతించటం మొదలు పెట్టాడు. మనోవికారం వల్ల అట్లాగే చాలాసేపు ఉండిపోయాడు.

శ్రావణమాసం సమీపించింది. వర్షాకాలం వస్తున్న దన్నమాట.

“అయ్యో! విరహం అనేది సహజంగానే సహించరానిది. ఇక వర్షాకాలంలోనా – అది ప్రాణాలే తీస్తుంది. ఇప్పుడది రానే వచ్చింది – మరి, ఈ ఆపత్సమయంలో నా ప్రియురాలు

ఎట్లా బ్రతుకుతుందబ్బా ? – నేనే తట్టుకోలేకుండా ఉన్నానే, అబల, కుసుమకోమలగాత్రి ఆమె ఎట్లా తాళగలుగుతుంది ? ” అని మిక్కిలి చింతించాడు యక్షుడు.

“పోనీ, ఒక పని చేస్తే ? నేను ఇంకా జీవించి ఉన్నానని తెలిసినట్లయితే, ఎప్పటికయినా తిరిగి వస్తానని ఆమె ఆశ పెట్టుకుంటుంది. ధైర్యం తెచ్చుకుంటుంది. ఎట్లాగైనా ప్రాణాలు బిగబట్టుకుని ఉంటుంది” అనుకున్నాడు.

“నా క్షేమ వార్త ఈ మేఘుడి ద్వారానే నా ప్రియురాలికి తెలియపరుస్తాను” అని నిశ్చయించుకున్నాడు.

అప్పుడు యక్షుడికి ఆ మేఘం మీద ఎంతో భక్తీ, పూజ్యభావమూ కలిగాయి. తను అక్కడ ఉన్నవాడూ, మేఘుడు వచ్చినవాడూ కాబట్టి మేఘుణ్ణి తన అతిథిగా ఎంచుకున్నాడు.

వర్షాకాలం కావడం వల్ల కొండలలో ఎక్కడ బట్టినా కొండమల్లెలు పూచి ఉన్నాయి. అప్పుడే పూచి, నవనవలాడుతున్న కొండమల్లెలు తెచ్చి భక్తితో మేఘుణ్ణి పూజించాడు యక్షుడు. అతిథులకు గృహస్థు పూజ చేసినట్లుగా చేశాడు. పైగా తాను కార్యార్థి. తన కార్యం మేఘుడి వల్లనే నెరవేరవలసి ఉన్నది. తన భక్తికీ, వినయ విధేయతలకూ మెచ్చి మేఘుడు తన కార్యం గట్టెక్కించేటట్లుగా ప్రవర్తించాడు.

అవును. ఈ పని మేఘుని వల్ల అయి తీరుతుందని అతని నమ్మకం. ఎందచేత నంటే, ఒకరి ఎడల మనం ప్రీతిగా ఉన్నప్పుడు మన పట్ల కూడా ఒకరు ప్రీతిగా ఉంటారు. అందులోనూ మేఘుడు దయార్ద్ర హృదయుడు. స్వభావ సిద్ధంగానే పరోపకార బుద్ధి కలవాడు.

సకల జీవులకూ జీవనాధారం నీరు. ఆ నీరు వర్షం వల్ల లభిస్తుంది. ఆ వర్షం మేఘాల నుండి వస్తున్నది. మేఘుడు ఆయాచితంగా వర్షించి, లోకానికి మహోపకారం చేస్తున్నాడు. కాబట్టి తన కీ మేలు చేస్తాడని యక్షుడనుకున్నాడు. మనసులో ఎంత చింత ఉన్నప్పటికీ దానిని బయటికి పొక్కనివ్వలేదు. విదగ్ధుడు కాబట్టి పిచ్చి పిచ్చి వికార చేష్టలు చేయలేదు. ముఖంలో సంతోషం ఉట్టిపడేటట్లు ప్రీతిపూర్వకంగా, "మేఘుడా! దయచేయవలసినది –" అని ఆహ్వానించాడు.

"క్షేమంగా వచ్చావు కదా – " అని కుశల ప్రశ్న వేశాడు.

అయితే, ఒక్క విషయం. ప్రాణం ఉన్నదైతే ఏదైనా ఒక పని చేయగలుగుతుంది. పొగ, అగ్ని, జలం, వాయువు – ఇవన్నీ కలిసి మేఘం అయింది కాని, దానికి ప్రాణం లేదు. అది అచేతనం. అటువంటి అచేతనమైన మేఘం ద్వారా తన భార్యకు వర్తమానం పంపాలనుకున్నాడు యక్షుడు. చేతన సాధ్యమైన పనిని ఇట్లా అచేతనమైన మేఘం చేత చేయించాలనుకోవడం శుద్ధ అవివేకం.

కానీ, అతను కామార్తుడు, ఉత్సుకుడు. అందువల్ల యుక్తాయుక్త వివేకం నశించిందతనికి. తను ఒక వార్త చెపితే, అది మేఘం తీసుకొనిపోయి భార్యకు ఎట్లా అందజేస్తుందని అతను ఆలోచించలేదు.

పైగా కామాంధులు ధైర్యం కూడ కోల్పోతారు. యక్షుడు సహజంగా ధీరుడే అయినప్పటికీ మన్మథ పీడితుడు కావడం చేత ధైర్యం పోయింది. దైన్యమే అతనికి మిగిలింది. దీనులూ, హీనులూ ఎవర్నైనా, ఏదైనా యాచిస్తారు. అలాగే యక్షుడు వివేక హీనుడై మేఘాన్ని యాచించాడు.

అయితే అర్థించడంలో కూడా తేడా ఉన్నది. ఒక నీచుణ్ణి యాచించి కార్యం సాధించడం కన్నా, కార్యం కాకపోయి నప్పటికీ ఒక గొప్పవాణ్ణి అర్థించడం మేలు. మేఘుడు అనేక విధాల గొప్పవాడు. తన కార్యం చేయగల సమర్థుడు. అందువల్ల ఈ పని హీనం అనుకోకుండా అతను మేఘుణ్ణి అర్థించాడు.

"ఓ మేఘుడా! మూడు లోకాలలోనూ నీవు ప్రసిద్ధుడవు. పుష్కలములూ, ఆవర్తకములూ అను పేర్లు గల గొప్ప మేఘాల వంశంలో పుట్టిన వాడవు. ఎటువంటి ప్రదేశాలలోనైనా సంచరించగల కామరూపుడవు. అంతేకాదు నూరు యజ్ఞాలు చేసిన ఇంద్రుడికి ముఖ్యుడవు. నాకు తెలుసు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1838**

*  *  *